RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 211 పేజీలు - 08 వెల - 02/- ఆదివారం 22 జూన్ 2025








☛ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక☛విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం☛ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు చేసిన ప్రధాని☛యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య

# గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర

**అక్షర వేదం/విశాఖపట్టణం,జూన్ 21:** విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు మిగతావి 2లో

# భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన


- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్21:** భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమ మార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నా రు. రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరిం చారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ మిగతావి 2లో

# జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



**అక్షర వేదం/న్యూఢిల్లీ, జూన్ 21:** ఆర్థికంగా దేశం బలపడకపోవడానికి దేశ జాభా కారణమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలో తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. దేశ జనాభా ఇందుకు కారణమన్నారు. జనాభా నియంత్రణను భాషా లేదా మతపరమైన సమస్యగా కాకుండా ఆర్థిక మిగతావి 2లో

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్థనీయం కాదు

☛భారత్ దౌత్యనీతిని ప్రదర్శించాలి : సోనియా



**అక్షర వేదం/న్యూఢిల్లీ, జూన్ 21:** ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఖండించారు. మోడీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై సోనియా గాంధీ స్పందించారు. భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా ఎ÷–లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్– భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు. 1994లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మిగతావి 2లో






**500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య : పొన్నం ప్రభాకర్**

# దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతం

☛నాడు అన్ని కంపెనీలను సులువుగా అనుమతులు
☛దేశంలో తెలంగాణకు ప్రత్యేక స్థానం ఉంది : కేటీఆర్



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్21:** స్వతంత్ర భారత చరిత్రలోనే విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో తెలియడానికి తెలంగాణనే నిదర్శనం అని అన్నారు. లండన్ ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సులో తెలంగాణ విజయగాథను కేటీఆర్ వినిపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. స్వతంత్ర భారతంలో అద్భుతమైన ఆర్థిక పురోగతి, ప్రగతిని చూపించిన రాష్ట్రం తెలంగాణ. అహింసాయుతంగా జరిగిన ఒక మహా అద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవడంతో పాటు లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన మిగతావి 2లో

# హామీ మేరకు రైతుభరోసా నిధులు విడుదల

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్21:** రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధుల జమ కొనసాగుతోంది. ఇచ్చిన హామీ మేరకు నిధలును జమ చేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ముందుంటుందని అన్నారు. అన్నదాతలకు సకాలంలో వ్యవసాయ పెట్టుబడి అందేలా చేస్తున్నామని అన్నారు. శనివారం 9 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు విడుదలయ్యాయి. ఆరు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.7,770.83 కోట్లు జమ చేసినట్టు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భారాస హయాంలో రైతుబంధు నిధుల విడుదల నెలలపాటు సాగేదని విమర్శించారు. 'మేం వేగంగా రైతు భరోసా ఇస్తుంటే భారాస నేతలు డ్రామాలు చేస్తున్నారు. ఓఆర్ఆర్ లోపల సాగు భూములను గుర్తించి వాటికీ రైతు భరోసా ఇస్తాం. పంట సాగయ్యే ప్రతి భూమికి రైతు భరోసా చెల్లిస్తాం. కోతల ప్రభుత్వమనే భారాస పార్టీని ప్రజలు తిరస్కరించారు. భారాస ప్రభుత్వం రుణమాఫీని ఎన్నేళ్లలో చేసిందో గుర్తు చేసుకోవాలి' అని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

## జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

(మొదటి పేజీ తరువాయి)

సమస్యగా చూడాలన్నారు. చాలా అభివృద్ధి జరుగుతున్నా.. ఫలితాలు మాత్రం అందరికీ అందడం లేదన్నారు. ఇందుకు జనాభా పెరుగుదలే కారణమన్నారు. గత రెండు పర్యాయాల్లో మోదీ ప్రభుత్వం సాధించిన అనేక విజయాలను ఈ సందర్భంగా గడ్కరీ ప్రస్తావించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మిగిలే ఉందని వ్యాఖ్యానించారు. ఏదేమైనా తాను చేయాల్సిన పనులను పార్టీ నిర్ణయిస్తుందని, ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'ఇప్పటివరకు చూసిందంతా న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, బాధ్యతలు ఏంటనే విషయాన్ని పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నేను నిర్వర్తిస్తా. ఇటీవల రోడ్ల పనుల కంటే వ్యవసాయం ఇతర సామాజిక కార్యక్రమాలపై నేను ఎక్కువగా దృష్టి సారిస్తున్నా' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 11ఏళ్ల మోదీ పాలన గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. విదర్భలో రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు కృషి చేయాలన్నదే తన కోరిక అన్నారు.

## భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రాక్షాళన

(మొదటి పేజీ తరువాయి)

సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రిలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య : పొన్నం ప్రభాకర్

**అక్షర వేదం/హైదరాబాద్,జూన్21:** అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్యనభ్యసించేందుకు ఇక నుంచి ఏడాదికి 500 మందికి అవకాశం కల్పించనున్నారు. అందుకు సంబంధించిన ఫైలుపై తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, గిరిజన అభివృద్ధి, దివ్యాంగుల, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ తొలి సంతకం చేశారు. సచివాలయంలో 2వ అంతస్తులోని తన చాంబర్‌లో మంత్రిగా శనివారం ఉదయం ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 844 మంది దివ్యాంగులకు రూ.5 కోట్లతో స్వయం ఉపాధి కల్పించే యూనిట్ల మంజూరు, అదేవిధంగా దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి తద్వారా 2367 మందికి 3.50 కోట్లను పంపిణీ చేసే ఫైలుపై సంతకం చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కీమ్ ద్వారా ఇప్పటివరకు ఏటా 210 మంది ఎస్సీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నతవిద్యా అభ్యాసానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇప్పుడు విద్యార్థుల సంఖ్యను 500 లకు పెంచారు. అందుకు సంబంధించిన ఫైలుపై కూడా మంత్రి సంతకం చేశారు. అదేవిధంగా మేడారం జాతరలో ఏర్పాట్లకు సంబంధించిన రూ.45 కోట్ల పనులకు, రూ.79.61 కోట్లతో గిరిజన విద్యాలయాల మరమ్మతు పనులకు, మినీ గురుకులాల నిర్వహణకు 17.18 కోట్లను, అదేవిధంగా ఐఐటీ, నీట్‌లో ర్యాంకులను సాధించిన 100 మంది గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించేందుకు ఆమోదం తెలిపారు. అనుమతులు మంజూరు చేశారు. బాధ్యతలను స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, సంజయ్‌కుమార్, ధర్మపురి నియోజకవర్గ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.



## గిన్నిస్ రికార్డును సాధించిన యోగాంధ్ర

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా కార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ… 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా ప్రపంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ ప్రతిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం కాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక పక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది జీవితాల్లో యోగా వెలుగులు నింపింది. గ్రామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్థనీయం కాదు

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారత్–ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని, పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న.. పౌరులందరి భద్రతకు సంబంధించిన విషయం అని స్పష్టం చేశారు. వారి భద్రతను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం విదేశీ దౌత్యంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ జరిపిన దాడిని సోనియా గాంధీ ఖండించారు. హమాస్ పై ఇజ్రాయెల్ జరిపిన ప్రతీకారం.. భయంకరమైనదిగా, అసమానమైనదిగా అభివర్ణించారు. ఈ దాడిలో ఎన్నో ఇళ్ళు, కుటుంబాలు, ఆసుపత్రులు నాశనమయ్యాయని.. 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత భయంకరమైన దాడిని చూసి కూడా భారత్ మౌనంగా ఉండట కూడదన్నారు. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంలో భారత్ కల్పించుకోకపోవడాన్ని ఆమె విలువ లొంగుబాటుగా ఉన్నదని విమర్శించారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను అనుసరించాలని ఆమె సూచించారు.

## దేశంలో తెలంగాణలోనే స్టార్టప్ విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

విజయగాథ లాగా తెలంగాణను చూడాలి. సబ్బండ వర్ణాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెటప్పుకోవచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉంది. 2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగు సంవత్సరాల స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాము. అమెరికా అవతల హైదరాబాద్‌లోనే అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ–హబ్ హైదరాబాద్‌లో ఉంది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతుంది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద టెక్ దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లోనే తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండు సంవత్సరాల పాటు బెంగళూరుని హైదరాబాద్ దాటింది అని కేటీఆర్ గుర్తు చేశారు. కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో మేము తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలుపెట్టాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే అనుమతుల కోసం ఎన్ని రోజులు పడుతుందో ఎవరు చెప్పలేని పరిస్థితి ఉండేది. కానీ మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజుల్లో లోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి అవకాశం లేదు అని కేటీఆర్ తెలిపారు. వ్యక్తుల కంటే విధానాలకే మేం ప్రాధాన్యత ఇచ్చాము. భారతదేశంలోని 65 శాతం ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. అందుకే మేము వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాము. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ. 75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానా దాటి 2022 నాటికి నంబర్ వన్‌కు చేరింది అని కేటీఆర్ తెలిపారు. బటర్ ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం భారతదేశంలో తెలంగాణ ఒకటి. 80 మీటర్ల సముద్ర మట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారు. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నెంబర్ వన్. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ. కేసీఆర్ హయాంలో ఫ్లోరోసిస్ పూర్తిగా నిర్మూలించబడింది. హైదరాబాద్ లాంటి నగరానికి నీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని కేసీఆర్ చూపించారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు ప్రతినిధిగా మీ భాగస్వామ్యం కోసం వచ్చాను. మనం కలిసి అద్భుతాలు చేయవచ్చు. తెలంగాణకు అద్భుతమైన భవిష్యత్తు ఉందని నేను బలంగా నమ్ముతున్నాను. ఈ ప్రపంచానికి ఇండియానే భవిష్యత్తు. తెలంగాణ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూనే ఉంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

**బూర్గంపాడు ఘటన అనుమానుషం**

బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళలపై దాడి అమానుషమని కేటీఆర్ పేర్కొన్నారు. బూర్గంపాడు ఘటన సీఎం ఆలోచనలకు అద్దం పడుతోందన్నారు. సీఎంగా అలాంటి వ్యక్తి ఉంటే రాజ్యాంగం ఎక్కడ అమలవుతుంది..? దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చే హామీ ఇదేనా..? దేశ మహిళలకు ప్రియాంకా గాంధీ ఇదే గౌరవం కోరుకుంటున్నారా..? మల్లికార్జున ఖర్గే మాట్లాడుతున్న సమానత్వం ఇదేనా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# 22వేల మంది రైతులకు రైతు భరోసా ఎగవేత

- వారికి వెంటనే రైతు భరోసా సాయం అందించాలి
- లేకుంటే 22వేల మందితో ఓఆర్ఆర్ దిగ్బంధిస్తాం
- జిన్నారం రైతు ధర్నాలో హరీష్ రావు హెచ్చరిక




**అక్షర వేదం/సంగారెడ్డి,జూన్21:** రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు ఇవ్వకపోతే ఓఆర్ఆర్‌ను దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 22 వేల మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదన్నారు. 22 వేల మంది రైతు కుటుంబాలతో ఓఆర్ఆర్ పై వంటావార్పు చేసి బంద్ చేస్తామని ప్రకటించారు. శనివారం సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జిన్నారంలో ఏర్పాటు చేసిన రైతుల మహా ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చే వరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ఏర్పాటు చేసి, వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారన్నారు. రైతుల ఆత్మహత్యలు పెరగకుండా భరోసా కలిపించారన్నారు.రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు సాగు చేస్తున్నా ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు చెల్లించడం లేదన్నారు. కేసీఆర్ రైతులకు ఎకరానికి రూ.10 వేలు రైతు భరోసా డబ్బులు ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఫించన్ నెలకు రూ.2 వేలు ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.4వేలు ఇస్తామని హామీ ఇచ్చారని.. ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలలో రైతులకు వ్యవసాయం కోసం 24 గంటలు నాణ్యమైన కరెంట్ సరఫరా చేసిందన్నారు. కరెంట్ కోతలు లేకుండ సరఫరా చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కరెంట్ కోతలు ప్రారంభమైన్నాయని ఆరోపించారు. అనుముల రేవంత్‌రెడ్డి కాదు కోతల రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. పటాన్‌చెరు ప్రాంతంలో వ్యవసాయం చేసుకుంటున్న రైతులు పంటలు సాగు చేసేందుకు అప్పులు చేసుకోనే పరిస్థితి వచ్చిందన్నారు. రైతుల కుటుంబాలు అప్పుల పాలు కావడం జరిగిందన్నారు. రైతు భరోసాను ఎన్నిక భరోసాగా కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అందరికి ఇస్తామని ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో రైతులకు రైతు భరోసా డబ్బులు వేయలేదని, మండలంలో ఒక్క గ్రామంలో ఉన్న రైతులకు వేశారన్నారు . ఓట్లు కోసం రైతు బంధు పథకంలో డబ్బులు వేస్తామని ప్రకటన చేశారని ఆరోపించారు. ఒక రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రైత భరోసా డబ్బులు రూ. 12 వేలు బాకి ఉందని, ముందుగా రైతులకు బాకీ ఉన్న రూ.12 వేలు వేయాలని డిమాండ్ చేశారు. రైతులను చైతన్యం చేసి రైతు భరోసా కోసం పోరాటం చేస్తామన్నారు. దేవుండ్ల మీద ఒట్టు వేసి హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కటి అమలు చేయలేదన్నారు. ఒక ఎమ్మెల్యే ఆడిగిన నిధులు మంజూరు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కుర్చీలో ఉండి రాష్ట్రం పరువు తీస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ గ్రామా పంచాయతీలకు ట్రాక్టరులు పంపిణి చేస్తే డీజీల్‌కు పైసాలు లేక పనులు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయిందన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్, జహీ రాబాద్, దుబ్బాక, నర్సాపూర్ ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతరెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ కో ఆర్డినేంటర్ ఆదర్శరెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశం గౌడ్, బాల్‌రెడ్డి, మాణిక్యం, తొంట అంజయ్య, సోమిరెడ్డి, చంద్రాగౌడ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్, పాల్గొన్నారు.

## హైడ్రా అంటే కూల్చివేతలు కాదు

- పర్యావరణహిత నగరాభివృద్ధికి కృషి
- రుణాలు ఇచ్చేముందు బ్యాంకర్లు వివరాలు చూడాలి
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ



**అక్షర వేదం/హైదరాబాద్,జూన్21:** సొంతింటి కలను సాకారం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఇల్లు కొనేందుకు రుణాలిచ్చే ముందు అన్ని విధాలా సరి చూసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యుయర్స్, రిజిస్టర్డ్ వాల్యుయర్స్ ఫౌండేషన్, ఎక్షు హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ట్రాన్స్‌ఫర్‌మేటివ్ ఎరాలో వాల్యుయేషన్' అంశంపై జరిగిన జాతీయ సదస్సులో రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సుస్థిర వ్యాపారానికి హైడ్రా దోహదం చేస్తోందని అందరూ గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా సొంతింటి కలను సాకారం చేయడంలో రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు, ఆ ఇంటికి రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలు కూడా బాధ్యత వహించాలని రంగనాథ్ సూచించారు.గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిందని.. అంతకుముందు వెలసిన నివాస ప్రాంతాలతో పాటు, అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న వాటి జోలికి వెళ్లబోమని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. హైడ్రా అంటే కూల్చివేతలు కాదు.. పర్యావరణ హితమైన నగరాభివృద్ధికి దోహదం చేసే సంస్థగా అందరూ గుర్తిస్తున్నారని వివరించారు. సర్వే నంబర్ ఒకటి చూపించి.. వేరే చోట ఇళ్ల నిర్మాణం చేపడుతున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తి విలువలను నిర్ణయించడంలో పారదర్శకత, నమ్మకం, కచ్చితత్వాన్ని నిర్ధరించడంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర చాలా కీలకమైందన్నారు. స్థిరాస్తుల విలువ నిర్ధరించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత ఉపయోగంగా ఉన్నా.. క్షేత్రస్థాయి పరిశీలన కూడా అంతే ముఖ్యమన్నారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వరద ముప్పులేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనేది హైడ్రా లక్ష్యమని రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే చెరువులు, నాలాలు, పార్కులు, రహదారుల ఆక్రమణలను నిరోధించి.. ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడేందుకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఓఆర్ఆర్ పరిధిలో వెయ్యికి పైగా ఉన్న చెరువుల పునరుద్ధరణ జరిగి.. పార్కులన్నీ పచ్చగా ఉన్నప్పుడు పర్యావరణ సమతుల్యత సాధించగలుగుతామన్నారు.



# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాల పంపిణీ

**అక్షర వేదం/కొడంగల్:** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పాత్రలు లబ్ధిదారులకు అషామ్మ కుంట తండా లో అందించడం జరిగింది.గ్రామ కార్యదర్శి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందరం ప్రశాంత్,యువజన అధ్యక్షుడు కొడంగల్ బాల్ రాజ్.యూత్ కాంగ్రెస్ పాండు నాయక్, బాబ్య నాయక్. రాంజీ నాయక్.కాస్యానాయక్, శంకర్ నాయక్, కూన్య నాయక్, హన్మ్య నాయక్, రెడ్యానాయక్, రాజు నాయక్, రవి నాయక్, విఠల్ నాయక్, లక్ష్మినారాయణ, దొడ్ల వెంకటప్ప,అశోక్ గౌడ్ పంచాయతీ సెక్రటరీ లావణ్య మేడం పాల్గొనడం జరిగింది.

# యాదగిరిగుట్టకు ప్రత్యేక బస్సులు: డిపో మేనేజర్




**అక్షరవేదం/గోదావరిఖని: జూన్21:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ వైస్ చైర్మన్ అండ్ ఎండి ఆదేశానుసారం ఒకరోజు ప్రత్యేక టూర్ ప్యాకేజీ వివరాలను శనివారం గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం వెల్లడించారు. ఇందులో భాగంగా ఒక సూపర్ లగ్జరీ, ఒక రాజధాని బస్సు ను ఈ నెల 27శుక్రవారం ఉదయం 5.00 గంటలకు బయలుదేరి, యాదగిరిగుట్ట, స్వర్ణగిరి మందిరాల దర్శనం కొరకు బయలుతెరుతాయని అన్నారు. భక్తుల దర్శనం అనంతరం తిరిగి రాత్రి 10గంటలకు గోదావరిఖని చేరుతుందని తెలిపారు. ఈ సర్వీస్ లలో ప్రయాణానికి ఒక్కరికి సూపర్ లగ్జరీకి 1100 రూపాయలు, రాజధానికి 1400 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని ప్రజలు, ప్రయాణికులు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వామివారి కృపకు పాత్రులుకావాలని డిపో మేనేజర్ ఆకాంక్షించారు. మరిన్ని వివరాలకు 7382847427, 7013504982 నంబర్ ను సంప్రదించాలని అన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు ఆటవిడుపు..!



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్21:** అంగన్వాడి బడిబాటలో భాగంగా శనివారం 35, 36వ డివిజన్లో చిన్నారులను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. తిలక్ నగర్ 1,2,3 అంగన్వాడి టీచర్లు పద్మ ప్రేమలత మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధి అంగన్వాడి కేంద్రాల్లోనే సాధ్యమని అన్నారు 2:30 నుండి 5 సంవత్సరాలలో వయసు గల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు అలాగే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ఆట పాటలతో పాటు సృజనాత్మక పెంపొందించే విధంగా విద్యాబోధన ఉంటుందని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులో ఉందని సూచించారు ఆయాలు ప్రేమలత, పద్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మహిళ మండల అధ్యక్షురాలు



**అక్షర వేదం/మహ ముత్తారం, జూన్ 21:**శనివారం ముత్తారం నిమ్మగూడెం గ్రామానికి చెందిన గోమాసా నికిత వెంకటేష్ గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మహిళా మండల అధ్యక్షురాలు ధరం సోత్ సుజాతవివాహ వేడుకలో వారితోపాటు గ్రామ మహిళా అధ్యక్షురాలు దూలం రమనీల, చీడం గౌరక్క తదితరులు పాల్గొన్నారు.



# సేవతో నిండిన నో బ్యాగ్ డే

**● వృద్ధాశ్రమాన్ని సందర్శించిన ప్రగతి విద్యార్థులు**

**అక్షర వేదం/రాయికల్,జూన్ 21:** రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు "నో బ్యాగ్ డే"ను మరపురానివిధంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఇటిక్యాల గ్రామంలోని నివేదిత వృద్ధాశ్రమాన్ని సందర్శించి, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యము వృద్ధులకు ఒకపూట భోజనం వితరణతో పాటు,పండ్లు,బ్రెడ్ ప్యాకెట్లు,ఇతర ఆవశ్యక వస్తువులు అందజేశారు. విద్యార్థులు వృద్ధులతో మమేకమై మానవీయతకు ఉదాహరణగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ,"నో బ్యాగ్ డే అంటే కేవలం పాఠ్యపుస్తకాలు లేని రోజు మాత్రమే కాదు, జీవితాన్ని నేర్చుకునే అవకాశం కూడా.ఈ సేవా కార్యక్రమం ద్వారా విద్యార్థులు సమాజంలో తమ పాత్రను గ్రహించేందుకు మేలైన అవకాశం లభించింది" అని అన్నారు.వృద్ధులు విద్యార్థుల ప్రేమతో మెరసిపోతూ,వారి పట్ల కృతజ్ఞతను వ్యక్తం చేశారు.విద్యార్థుల హృదయాన్ని తాకే ఈ వినూత్న కార్యక్రమం నో బ్యాగ్ డేకు సార్థకత చేకూర్చింది. అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు స్వామి, రమేష్, గోపాల్ రెడ్డి, రమ్య, సునీత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతదేశపు మానసిక సంపద యోగా:ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్



**అక్షర వేదం/రాయికల్ జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన యోగా కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, "యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన అపురూపమైన మానసిక సంపద. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సమతుల్యంగా కొనసాగించేందుకు యోగా ఒక శ్రేష్ఠ మార్గం," అని తెలిపారు.అంతేకాకుండా, ప్రస్తుత కాలంలో చదువు,ఉద్యోగ పోటీ,సాంకేతిక ఒత్తిళ్ల మధ్య యోగా ద్వారా విద్యార్థులు శాంతిని, ఏకాగ్రతను పొందవచ్చని ఆయన వివరించారు.యోగా సాధనను జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పలు యోగా ఆసనాలు, సూర్య నమస్కారాలు ప్రదర్శించి,యోగా ప్రాముఖ్యతపై అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందము,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టాక్స్ సెమినార్




**హైదరాబాద్, జూన్ 21 (అక్షర వేదం) :** తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఒక రోజు టాక్స్ సెమినార్ ను నిర్వహించారు. నాంపల్లి రెడ్ హిల్స్ ఫ్యాబ్సి భవన్ లో జీఎస్టీ, ఇంకమ్ టాక్స్ లపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సదస్సులో కమర్షియల్ టాక్స్ కమీషనర్ హరిత ఐఏఎస్, ఎన్ ఫోర్స్ మెంట్స్ జాయింట్ కమీషనర్ అరవింద రెడ్డిలు ముఖ్య అతిధులుగా పాల్గొని టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ మెంబర్స్ డైరెక్టరీని ఆవిష్కరించారు. కమిషనర్ హరిత ఐఏఎస్ రాష్ట్ర పన్నుల ఆదాయం ఎలా పెంచాలో అసోసియేషన్ సభ్యులకు పలు సూచనలు చేశారు. పలు అంశాల్లో సమగ్ర విశ్లేషణ, సమస్యల పరిష్కారం, సందేహాల నివృద్ధి పై అవగాహన కల్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కే.నర్సింగ రావు మాట్లాడుతూ మెంబర్స్ సందేహాలని సంఘ సబ్యులకు నాలెడ్జ్ పెంపొందించేందుకు ఇలాంటి సెమినార్ లు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. ఈ సెమినార్ లో అసోసియేషన్ ఛీఫ్ అడ్వైజర్ పీవీ సుబ్బారావు, స్పీకర్లు చార్టర్డ్ అకౌంట్స్ ఆశిష్, గణేష్, శీరీష్, ఉపాధ్యక్షులు కేవి రమణ మూర్తి, బీ.దుర్గాప్రసాద్, కార్యదర్శి పీ.గోపాల్, కోశాధికారి హుస్సేన్ వలి లతో పాటు జిసి మెంబర్స్ అసోసియేషన్ సభ్యులు 2 వందలకు పైగా లైఫ్ మెంబర్స్ పాల్గొని విజయవంతం చేసారు.

# యువ కార్మికులకు గంటా ఆదర్శం.!

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్21:** సింగరేణిలో కోల్ పిల్లర్ గా విధుల్లో చేరి అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్రంలో ఎన్నో క్లిష్టమైన ఎమర్జెన్సీ ఆపరేషన్స్ లలో పాల్గొని, సింగరేణీ చేపట్టిన రెస్క్యూ విభాగానికి సూపర్డెంట్ గా గంటా రాజేందర్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం ఆర్జీ1 బీసీ నాయకులు మధుబాబు ఆధ్వర్యంలో గంటా రాజేందర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, ఏ ఎన్ మూర్తి, మధుబాబు, వెంకటేష్, మల్లేష్, అభిషేక్, కట్కూరి రవీందర్ రెడ్డి, రమేష్, అఖిఫ్, సుధీర్, కిషన్ రావు, నవాబ్, సందీప్, జి శ్రీను, వేణు తదితరులు పాల్గోన్నారు.



# ముదుమల్ మెగలిథిక్ మెనహైర్ సైట్ సందర్శించిన ప్రముఖులు



**హైదరాబాద్, జూన్ 21 (అక్షర వేదం) :** నారాయణపేట జిల్లా ముడుమల్ మెగలిథిక్ మెనహైర్ స్థలంలో కొనసాగుతున్న పరిశోధనలో భాగంగా, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్(డిహెచ్ ఏటీ), తెలంగాణ ప్రభుత్వం వారి హేరిటేజ్ విభాగం సంయుక్తంగా, ఉస్మానియా విశ్వవిద్యాలయం పురావస్తు శాస్త్ర విభాగం విద్యార్థులు, అధ్యాపకులను శనివారం సందర్శనకు ఆహ్వానించారు. ఈ సందర్శన లక్ష్యం, దక్షిణ భారత దేశపు ఆదిమ మానవుల జీవనశైలి, అంత్యక్రియల ఆచారాలపై లోతైన అవగాహన కల్పించడం, విద్యార్థులకు, భౌతిక సంస్కృతి, సమాధి రకాలూ, స్థల నిర్మాణ ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించే అరుదైన అవకాశం కల్పించడం, ఇవి తరగతి గదిలో మాత్రమే నేర్చుకోలేని విలువైన అనుభవాలు జూన్ 20, 21 తేదీలలో ముడుమల్ మెగలిథిక్ మెన్హిర్స్ ప్రాంగణాన్ని పలువురు నిపుణులు సందర్శించారు. ఈ బృందంలో డిహెచ్ ఏటీ చైర్మన్ వేదకుమార్ మణికొండ, కో–ఆర్డినేటర్ సయద్ ఖైజర్, మెగలిథిక్ నిపుణులు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కె.పి.రావు, పురావస్తు విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జయశ్రీ, స్థపతి, బుద్ధవనం శ్యామ్ సుందర్, ఆర్కిటెక్ట్ రామరాజ్, తెలంగాణ ప్రభుత్వ హేరిటేజ్ శాఖ మహబూబ్‌నగర్ ప్రతినిధి టి.నాగేశ్, డా.ప్రవీణ్, జనాబ్ నిజాముద్దీన్(హెడ్‌మాస్టర్), జనార్ధన్ రెడ్డి, మీనాకుమారి, కుమురయ్య, శ్రీనివాసులు జెడ్ పి ఎస్ఎస్ ముడుమల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఓజీహెచ్ఎస్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**హైదరాబాద్, జూన్ 21 (అక్షర వేదం) :** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం హిమాయత్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్(ఓజీహెచ్ఎస్)లో వారం రోజుల పాటు పాఠశాల యోగా బోధకులు రంజిత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ముగింపు సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రార్థన మాణికొండ మాట్లాడుతూ 'ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం యోగా' అనే థీమ్ తో నేటి పోటీ ప్రపంచంలో శారీరక శక్తి, మానసిక స్పష్టత, అంతర్గత శాంతిని పెంపొందించడంలో యోగా ప్రముఖ్యతను వివరించారు. యోగా దైనందిన జీవితానికి బలం, శాంతి, సమతుల్యతను తెచ్చే ఒక బహుమతి అని చెప్పారు. ఓజీహెచ్ఎస్ స్వచ్ఛంద సేవకులు అర్చన, ఆదిత్య, ఇషా ఫౌండేషన్ సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, డీన్ రామాంజుల, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ రేఖా రావు, ప్రీ–ప్రైమరీ ప్రిన్సిపాల్ ఫాతిమా ఖాజిమ్ పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిళ్లకు యోగాతో ఉపశమనం: సీపీ

**● యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి:**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**





**అక్షరవేదం/గోదావరిఖని: జూన్21:** నిజ జీవితంలో మనిషి ఎన్నో ఒత్తిళ్లకు గురవుతున్నారని, యోగాతో వాటి నుంచి ఉపశమనం పొందవచ్చునని రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేశారు. ప్రపంచ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ పరేడ్ మైదానంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపి హాజరై మాట్లాడుతూ...అధికారులకు సిబ్బందికి అందరికి యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడున్న సిబ్బంది అందరూ చాలా ఫిట్నెస్ గా ఉన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఫిట్నెస్ ని కాపాడుకోవాలి. యోగా అనేది ఒక రోజుతో కాకుండా నిత్యం జీవితంలో ఒక భాగం కావాలని సూచించారు. మనం చేసే ప్రతి పని మన కంట్రోల్ లో ఉండాలి. ఆ సెల్ఫ్ కంట్రోల్ అనేది ఒక యోగ ద్వారా మాత్రమే వస్తుందన్నారు. మనకి మనపై కంట్రోల్ ఉన్నప్పుడు ఎలాంటి సమస్య ఎదురైనా అధిగమించవచ్చు అన్నారు. భారతదేశ తత్వశాస్త్రం ప్రకారం ఎదుటివారిని జయించే ముందు మనలోని సమస్యలను, బలహీనతలను, భయాలను ముందుగా గెలవాలి అన్నారు. నిత్యం యోగా సాధన ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటామన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ చెందిన యోగా శిక్షకులతో పోలీస్ కమిషనర్ తో సహా పోలీస్ సిబ్బంది అధికారులు యోగ సాధనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ సిపిఎం రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పిసిఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఆర్ ఐ లు దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, వామన మూర్తి, సిసి హరీష్, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాల్ ఆర్గనైజేషన్ వాలంటరీ ఓం ప్రకాష్, యోగా శిక్షకురాలు రాధిక, ప్రవీణ్ లు, సిబ్బంది పాల్గోన్నారు.

# తెలంగాణకు జీవధార కాళేశ్వరం ప్రాజెక్ట్..

- 6వ సంతాల సాక్షిగా కాళేశ్వరాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎడారిగా చేస్తుందని ఆరోపించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




**అక్షరవేదం/గోదావరిఖని: జూన్21:** అపర భగీరధుడు కేసీఆర్ ఆలోచనలతో తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకోవడం తో పాటు రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని అలాంటి మహా ప్రాజెక్టును నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎడారిగా మార్చుతుందని కేసీఆర్ పై అనేక ఆరోపణలు చేస్తూ చనిపోయిన వారి పేర్లతో కేసులు వేసి రైతన్నలను ఇబ్బందులు పాలు చేసే కుట్రలను సహించేది లేదని పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చందర్ మాట్లాడుతూ.. తెలంగాణకు జీవధార అయిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి ఆరు వసంతాలు పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ రైతాంగానికి అండగా కేసీఆర్ శ్రీరామరక్షగా నిలుస్తారని రామగుండం నియోజకవర్గంలో కార్యక్రమాలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యాలను చేసేందుకు కాళేశ్వరం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ చేసే కుట్రలను తిప్పికొడతామని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లోపు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు సంక్షేమ పథకాలు అమలు చేసి ఓట్లు అడగాలని చందర్ డిమాండ్ చేశారు.నాయకులు మెతుకు దేవరాజ్, నీరటి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, మురళీధర్ రావు, బాదే అంజలి కల్వచర్ల కృష్ణవేణి, ముద్దసాని సంధ్యారెడ్డి మేడి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తి మహిళలు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన..!



**అక్షవేదం/గోదావరిఖని: జూన్21:** వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం మెప్మా ఆధ్వర్యంలో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట స్వశక్తి మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, వీధి వ్యాపారులచే స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.వి.రామన్ స్టాళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వశక్తి మహిళలు జనపనారతో తయారు చేసిన వస్తువులు, వృధా వస్త్రాలతో మ్యాట్లు తదితర ఉత్పత్తులను ప్రదర్శించారు. వీధి వ్యాపారులు చిరు ధాన్యాలతో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించారు. ఈ సందర్భంగా 25 స్వశక్తి మహిళా సంఘాలకు రెండు కోట్ల అరవై లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు నాయక్, జమీల్, ఆర్ ఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ ఐ శంకర్ రావు, సీనియర్ ఆకౌంటెంట్ రవి తేజ , మెప్మా టి ఎం సి మౌనిక సి ఓ లు ఊర్మిళ, శ్వేత, ప్రియదర్శిని, ఆర్ పి లు, ఓ బి లు తదితరులు పాల్గొన్నారు.

# 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రధాని మోడీ సుదీర్ఘ పాలన



**అక్షర వేదం/జైపూర్ జూన్ 21:** ఈరోజు మంచిర్యాల జిల్లా, జైపూర్ మండలం కేంద్రంలో పెగడపల్లి గ్రామంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 11సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నరేంద్ర మోడీ తీసుకుంటున్నటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలను ప్రభుత్వ పథకాలను తెలియజేసే విధంగా ఈరోజు పెగడపల్లి గ్రామంలో బిజెపి భారత్ వికాసిత సంకల్ప సభ బిజెపి జైపూర్ మండల్ ప్రధాన కార్యదర్శి రామగిరి రాము ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులు భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు పెద్దపెల్లి పురుషోత్తం, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ రావడం జరిగింది. ఈ సందర్భంగా రామగిరి రాము మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారు అధికారం చేపట్టి 11 సంవత్సరాలు వికసిత్ భారత్ అమృతకాలం సేవ బిసుపరిపాలన సందర్భంగా దేశ ప్రధాని తీసుకున్నటువంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలు పథకాలు జనాలకు చేరే విధంగా సమావేశాలు కొనసాగించాలి అన్నారు. ఆ తర్వాత రాబోయే స్థానిక ఎలక్షన్లో భాగంగా ప్రతి గ్రామం నుంచి బిజెపి కార్యకర్తలు పోటీ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు ప్రతిఊర్లో ఉన్నటువంటి సమస్యల మీద అవగాహన ఏర్పరచుకోవాలి అన్నారు. ఇందులో పాల్గొన్నవారు బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు పెద్దపెల్లి పురుషోత్తం, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, బీజేపీ జైపూర్ మండల అధ్యక్షులు దూట రాజ్ కుమార్, బీజేవైఎం మండల్ అధ్యక్షులు పల్లికొండ వెంకటేష్, బీజేపీ జైపూర్ మండల్ ఉపాధ్యక్షులు వేముల రమేష్ గౌడ్, మిరుమిడి గణేష్, బీజేపీ ప్రధాన కార్యదర్శి వేముల తిరుపతి గౌడ్, రామగిరి రాము, బీజేపీ జైపూర్ మండల్ కోశాధికారి పెనుకుల శ్రీకాంత్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు రామటంకి సాయి, బీజేపీ జైపూర్ మండలం నాయకులు తనీ రాజు, రాచబత్తుల చంద్రమౌళి, తోట సాయి, ఎనగందుల రవి, పాగ మొగిలి, చందు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ యొక్క సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# ఫినోమ్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్, జూన్ 21 (అక్షర వేదం) :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రముఖ హెచ్ఆర్ టెక్నాలజీ కంపెనీ ఫినోమ్ దేశ వ్యాప్తంగా ఉన్న కార్యాలయాల్లో విశాఖ పట్నం, హైదరాబాద్(హైటెక్ సిటీలోనీ), బెంగళూరులో 1100 మందికి పైగా ఉద్యోగులతో యోగా, ధ్యానం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించినట్లు ఫినోమ్ హెచ్ఆర్, టాలెంట్ అక్విజిషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ పిండి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఫినోమ్ ఎండీ నాంచారయ్య బాయిరెడ్డి నేతృత్వంలో సంస్థలో మానసిక ఆరోగ్యాన్ని ముఖ్యంగా పరిగణిస్తున్నారని అన్నారు. కొత్తగా జాయిన్ అయ్యే ప్రతి ఉద్యోగి మొదటి రోజే ధ్యానం చేసి ఆ తర్వాత పనిలో చేరతారని తెలిపారు. ఈ వేగమైన టెక్ ప్రపంచంలో ఉద్యోగుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడటం చాలా అవసరం అన్నారు. మంచి పని చేయాలంటే మనసు ప్రశాం తంగా ఉండాలని, అందుకే యోగా, ధ్యానం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒత్తిడితో కూడిన కార్పొరేట్ ప్రపంచంలో, ఫినోమ్ సంస్థ ఉద్యోగుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందన్నారు.

# ఖనిలో సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

- గంజాయి విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు: గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్21:** మత్తు పదార్థాల రహిత ప్రాంతంగా మార్చేందుకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ వింగ్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో బాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం గంగానగర్ లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్, సైబర్ క్రైమ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... కొంతమంది వారి స్వలాభం కోసం యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు చేసి భవిష్యత్తు నాశనం చేయడం జరుగుతుంది. నేటి యువత చెడు అలవాట్లకు బానిసలై చివరకు నేరాలకు పాల్పడుతున్నారని, మంచి నడవడికపైనే జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతూ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వారితో పాటు గంజాయి అమ్మే వారిపై మరియు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు మీమీ చుట్టుపక్కల గాని మీ కాలనీ లో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్ సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై, గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్నాం అని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతివనం పార్క్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం..

- పాల్గొన్న శాంతివనం రన్నర్స్ వాకర్స్



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,జూన్ 21:** మేడిపల్లి మండల పరిధిలోని శాంతివనం పార్కులో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శాంతి వనం రన్నర్స్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శాంతివనం వాకర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాంతివనం రన్నర్స్ మాట్లాడుతూ.. యోగా అనేది ప్రాచీన కాలం నుంచి వస్తున్న ఒక ఆధ్యాత్మిక,శారీరక సాధన అన్నారు.ఇది శరీరం, మనస్సు, శ్వాసను కలిపి మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సును పెంపొందించడంపై దృష్టి పెడుతుందని,టెక్నాలజీ పెరడంతో పని తగ్గిందని,తద్వారా రోగాలు పెరుగుతున్నాయని, ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండటమే కాకుండా రోగాలు తగ్గుతాయని, పంచభూతాలు మన శరీరంలో సక్రమంగా పని చేసినప్పుడే రోగం మన దరిచేరకుండా ఉంటుందని, మానసిక ఒత్తిడి దూరమవుతుందని, శ్వాస వ్యాయామాలు మనస్సును శాంతపరచడానికి, శరీరంలో శక్తి ప్రవాహాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కట్ట శేఖర్ ,సదానందం యాదవ్, సోము పటేల్ ,సంకటి సంతోష్ , డాక్టర్ దంతూరి నరసింహ, మహేందర్ రెడ్డి,వంశీధర్ రెడ్డి , నరసింహ, రాజిరెడ్డి, అనిల్ రెడ్డి, శ్యామ్ , సాగర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవము

**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,జూన్ 21:** మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవమును పీఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ మేడిపల్లి నందు యోగ గురువు సమక్షములో ఘనంగా నిర్వహించడము జరిగింది.ప్రదానోపాద్యాయులు ఎల్. సత్యప్రసాద్,ఉపాధ్యాయ బృందము పాల్గొని విద్యార్థులను ఉత్తేజ పరిచారు. ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ మాట్లాడుతూ... నిత్య జీవితంలో యోగా ఆవశ్యకత గురించి వివరించి విద్యార్థులు దైనందిక కార్యక్రమంలో యోగాను అబ్యాసంచేసి అలవాటు గా పెంపొందించుకోవాలని సూచించారు.

# నకిలీ పత్తి విత్తనాల సమస్యకి పరిష్కారం

- విత్తన శుద్ధి తదితర అంశాలపై వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ చైర్మెన్ కోదండ రెడ్డితో సంపత్ కుమార్ ప్రత్యేక సమావేశం
- అలంపూర్ నియాజక వర్గం అయిజలో నూతన మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని విన్నపం



**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** నేడు తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మెన్ కోదండ రెడ్డి ని కలిసిన,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,అలంపూర్ నియోజక వర్గంలో రైతులు అత్యధికంగా ఉండటం వల్ల అలంపూర్ మార్కెట్ యార్డు సరిపోవడం లేదు,కనుక అయిజ లో నూతన మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని కోరిన,ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ.సంపత్ కుమార్ ఈ సమావేశంలో సంపత్ కుమార్ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నీలి శ్రీనివాస్,వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దిలేటి మాజీ ఎంపీటీసీ,యువరాజు,తదితరులు ఉన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- కాటారం డీఎస్పీ సూర్యనారాయణ

**అక్షర వేదం/కాటారం, జూన్ 21:** మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యోగ సాధకులతో కలిసి యోగా ఆసనాలు, మెడిటేషన్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యోగా శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు ప్రశాంతతను అందిస్తుందన్నారు. ప్రతిరోజూ యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక మానసిక ధైర్యాన్ని పొందవచ్చన్నారు. ప్రతి ఒక్కరు యోగాను తమ దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో ముందుకెళ్లాలని అన్నారు. క్రమశిక్షణతో ఉంటూ ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ యోగా ఆసనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, నాయకులు, యోగ సాధకులు కుమార్, వనిత, రవీందర్ రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తనువును,మనస్సును ఆత్మను ఏకం చేసే ఒక సాధనం యోగ

● జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 21: జోగులాంబ గద్వాల పట్టణంలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ కోటలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో,ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,మాట్లాడుతూ యోగా మన జీవితంలో ఎన్నో సంవత్సరాల నుంచి భాగమై పోయిందని యోగాసనాల ప్రాధాన్యతని బట్టి,నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి ఐనా తరువాత వారి విజ్ఞప్తి కారణముగా ఐక్య రాజ్య సమితి మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21న ప్రకటించారని అన్నారు.అప్పట్నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవంగా దాదాపు 186 దేశాలు అధికారికంగా నిర్వహిస్తున్నారని అన్నారు.శారీరక మానసిక మరియు ఆధ్యాత్మిక, శ్రేయస్సు యొక్క సమగ్ర విధానాన్ని ప్రోత్సహించడానికి అంతర్జాతీయ యోగా దినోత్సవం చక్కటి వేదికగా పని చేస్తుందని అన్నారు.యోగ ద్వారా ప్రపంచానికి మన భారతీయ సంస్కృతి గొప్పతనం తెలుస్తుందని అన్నారు.యోగ అనేది వయసుతో సంబంధం లేకుండా అందరికీ ఉపయోగ పడుతుందని, ఆరోగ్యం తో పాటు మానసిక స్థితి భౌతికంగానే కాకుండా మానసికమైన ఆనందం లభిస్తుందని అన్నారు. రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సరపాషా,జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహులు,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు మాజీ కౌన్సిలర్ కుమ్మరి శ్రీను మోహన్ రెడ్డి,విద్యార్థులు బజరంగ్ దళ్ నాయకులుఉన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే

● ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు సాధించిన విద్యార్థులు






అక్షర వేదం/ధరూర్/గద్వాల జూన్ 21: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే.ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఫలితాలు సాధించిన విద్యార్థులు.నేడు గద్వాల నియోజకవర్గం,జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే,బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధిలో భాగంగా దాతల సహాయంతో ఏర్పాటు చేసిన వంటశాల భవనం,కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్,స్టాఫ్ రూమ్ లను ఎమ్మెల్యే,బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.అదే విధంగా విద్యార్థులు ప్రభుత్వం తరపున పుస్తకాలను,యూనిఫాంలో మరియు బస్సు పాస్ బస్ లను,ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు అంద జేయడం జరిగింది.అలాగే పదవ తరగతి ఫలితాలలో మండల స్థాయి మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే,చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకం అందజేశారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ధరూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే,ఎంతో కృషి చేయడం జరిగింది. విద్యార్థి విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదు పాయాలలో ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల అభివృద్ధిలో భాగంగా కొంతమంది దాతల సహకారంతో పాఠశాలలో సైన్స్,ల్యాబ్ కంప్యూటర్,వంటశాల స్టాఫ్ రూమ్,వంట ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో లను అందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది తెలిపారు.పదో తరగతి ఫలితాలలో మండల స్థాయిలో,ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో కూడా మంచిగా చదువుకొని ఉన్నత స్థానిక ఎదగాలని కోరారు.నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.మండల విద్యాధికారి ,నాయకులు శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,డి.ఆర్ విజయ్,ప్రభాకర్ గౌడ్,డి.వై.రామన్న, దౌలన్న,వీరేష్ పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధం ఆపై అనుమానే హత్యకు దారి

● నిందితుడు రంగస్వామిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలింపు

● వివరాలు వెల్లడించిన,డీఎస్పీ వై.మొగులయ్య



అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 21: జోగులాంబ గద్వాల జిల్లా,కేటీదొడ్డి మండలం, పాతపాలెం గ్రామంలో ఈనెల 16,న జరిగిన బోయ అనిత అనే మహిళ అనుమానస్పద మృతిలో అదే గ్రామానికి చెందిన రంగస్వామి అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు.కేసుకు సంబంధించి, డీఎస్పీ.వై.మొగులయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేటిదొడ్డి మండల,పాతపాలెం గ్రామానికి చెందిన అనిత,రంగస్వామి మధ్య గత కొద్ది రోజులుగా అక్రమ సంబంధం నడిచేదని ఈ మధ్య కాలంలో అనిత తీరులో మార్పు గమనించిన రంగస్వామి అనితను అనుమానించి అనిత గొంతు నులిమి హత్య చేసి ఆత్మహత్యగా చిత్రికరించాడని,డిఎస్పీ తెలిపారు. కేటీదొడ్డి పోలీసులు అనుమానస్పద కేసుగా నమోదు చేసుకుని విచారణ చేపట్టగా రంగస్వామి పై అనుమానం రాగ పోలీసులు రంగస్వామిని విచారించగా అనితను తనే హత్య చేసినట్టు అంగీకరిచ్చినట్టు దీంతో రంగస్వామిని అరెస్ట్ చేసి నేడు రిమాండ్ కు తరలిస్తునట్టు డీఎస్పీ మొగులయ్య తెలిపారు.

# యోగా భారతవానికి దక్కిన గొప్ప గౌరవం

● బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి



అక్షర వేదం/అయిజ/అలంపూర్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా,అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా,అయిజ మున్సిపాలిటీ పరిధిలోని,వి.ఆర్ హై స్కూల్,వారు ఏర్పాటుచేసిన యోగ దినోత్సవానికి,భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు మరియు పట్టణ మరియు మండల అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, గోపాలకృష్ణ వారి బృందం పాల్గొనడం జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రామచంద్రరెడ్డి మాట్లాడుతు యోగా మన జీవితంలో ఎన్నో సంవత్సరాల నుంచి భాగమై పోయింది.యోగాసనాల ప్రాధాన్యతని బట్టి మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 జూన్ 21న నిర్వహించారు.ఆ వేడుకల్లో 84 దేశాల నుంచి వచ్చిన నేతలతో పాటు మొత్తం 35,985 మంది యోగా చేసి రెండు గిన్నిస్ రికార్డులని నెలకొల్పారు.అప్పట్నుంచి ప్రతి సంవత్సరం జూన్ 21,న యోగా దేని సెలబ్రేట్ చేసుకుంటున్నారు.ఇలా ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవాన్ని చేసుకుంటున్నాము.నేడు స్వయంగా యోగా గురువులు ప్రముఖులు,సెలబ్రిటీలు,కూడా వేడుకల్లో పాల్గొని రకరకాల యోగాసనాలు వేసి ఆసనాల విశిష్టతని తెలియజేస్తున్నారు యోగా అనేది మన జీవితంలో భాగమైతే కచ్చితంగా ఆరోగ్యంగా ఉంటాం.పురాతన కాలం నుంచి యోగాని ఆచరించేవారు.ఈ యోగాసనాలు గొప్పదనం తెలుసు కాబట్టే,విదేశీయులు సైతం యోగాసనాలను ఆచరిస్తున్నారు.నిత్యం ఆసనాలు వేయడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి.మన జీవితంలో భాగం చేసుకుంటే ఒత్తిడి, ఆందోళనలను తగ్గుతాయి.మనకి వచ్చే చాలా ఆరోగ్య సమస్యలకి యోగాలో పరిష్కారాలు ఉన్నాయి.ఎంతో మంది వీటి గొప్పదనం తెలుసు కాబట్టే రోజూ యోగాసనాలు వేస్తున్నారు.దీంతో యోగా ఖ్యాతీ ప్రపంచంలోని నలుదిక్కులకి పాకింది.సూర్య నమస్కారాల యోగాలో ముఖ్యమైన ఆసనం.ఈ సూర్య నమస్కారాలు 12,ఆసనాల కలయికగా ఉంటుంది.ఇంతటి ప్రాముఖ్యత ఉంది కాబట్టే,యోగాకి ప్రత్యేకంగా ఓ,రోజుని అంకితం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్ కుమార్ బెల్లంకొండ నాగరాజు,లక్ష్మన్న,లక్ష్మణాచారి,ఆది రఘు,పల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న పల్లె దవకానాలు ప్రారంభించాలీ

● మాచర్ల గ్రామంలో పల్లె దవఖాన ప్రారంభించి పేదలకు వైద్యం అందించాలి ● అలంపూర్ చౌరస్థలో వంద పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి పేదలకు వైద్యం అందించాలి

● జిల్లా కలెక్టర్ పేదలకు వైద్యం అందించే విషయమై తగు చర్యలు తీసుకోవాలి



అక్షర వేదం/గట్టు/గద్వాల జూన్ 21: పేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి వేలకు వేలు ఖర్చు పెట్టి మళ్లీ పేదరికనికి గురవుతున్నారు.భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ ఇంచార్జ్ మాచర్ల ప్రకాష్ జోగులాంబ గద్వాల జిల్లాలోనీ పెండింగ్ లో ఉన్న పల్లె దవకానాలు అలంపూర్ చౌరస్థలో వంద పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి పేదలకు వైద్యం అందించాలనీ,ప్రైవేట్ ఆసు పత్రులకు ఈ ప్రాంత పెద ప్రజలు వేలకు,వేలు,పెట్టి నష్ట పోతున్నారని భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ మాచర్ల ప్రకాష్ అన్నారు.గట్టు మండలం,మాచర్ల గ్రామంలో పల్లె దవాఖాన ప్రారంభించాలనీ మాచర్ల గ్రామానికి చుట్టూ ప్రక్కన 20,గ్రామాల ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని గ్రామంలో 10,ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయని,కాయ కష్టం చేసుకునే పెదలు అనారోగ్యంకు గురై వస్తే 500,నుండి వెయ్యి రూపాయలు ఖర్చు పెట్టి నష్టపోతున్నారని అన్నారు.పేదలకు వైద్యం అందించే విషయంలో ప్రభుత్వం జిల్లా యంత్రాంగం విఫలమైయారని అన్నారు.పెదాలకు వైద్యం అందించకుండా ఇబ్బందులకు గురి అయ్యేటట్టు ప్రభుత్వం చేస్తున్నదని మండిపడ్డారు.ఈ ప్రాంత ప్రజలు కర్నూల్,గద్వాల,పట్టణాల కి పేద ప్రజలు వెళ్లి వేల రూపాయాలు ప్రైవేట్ ఆస్పత్రిలో ధారపోసి మళ్లీ పేదరికంకు గురవుతున్నారని అన్నారు.కావున జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి పేదలకు వైద్యం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ నాయకులు బలిగెర మోజేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని పాదయాత్ర

● ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలి

● సీపీఐ,ఏఐఎస్ఎఫ్,విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్



అక్షర వేదం/మల్దకల్/గద్వాల జూన్ 21: 25,కిలో మీటర్ల వరకు పాదయాత్ర తో,గద్వాలకు బయలుదేరి విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేత జోగులాంబ గద్వాల జిల్లా ప్రాథమిక పాఠశాల మరియు గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని,సీపీఐ మల్దకల్ మండల కార్యదర్శి ఎల్కూర్ రంగన్న,ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.మల్దకల్ మండలంలోని ఎల్కూర్ నుండి మల్దకల్ మీదుగా గద్వాల జిల్లా కేంద్రానికి దాదాపు 25,కిలోమీటర్ల వరకు పాదయాత్ర ద్వారా చేరుకొని విద్యార్థుల సమస్యలను పరిష్కరించి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో,అధికారులకు వినతి పత్రం అందజేశారు.మల్దకల్ మండలంలో పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మల్దకల్ మండల విద్యాధికారి,జీ.సురేష్ కు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సమస్యలు తలెత్త కుండా చూడాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు గురుకు లాల్లో,చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని,విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు దుస్తులను అందజేయటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.కొన్ని పాఠశాలలో భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,అలాగే మంచినీటి సౌకర్యం,మరుగుదొడ్ల సమస్యలు కొరత తీవ్రంగా ఉందని వాటి సమస్యను పరిష్కరించాలని కోరారు ఆయా పాఠశాలలో లైంగిక వేధింపుల సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.



## మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సమావేశం

అక్షర వేదం/కేటిదొడ్డి/గద్వాల జూన్ 21: మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామంలో మాదిగ జాతి,కుల,పెద్దలతో సమావేశం నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.ఎఫ్,ఎం.ఎస్.పి.గ్రామంలో ఉన్న యువతి,యువకులు,అధిక సంఖ్యలో హాజరు అయ్యారు. ముఖ్య నాయకత్వంతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ కేటిదొడ్డి మండల ఇన్చార్జి తప్పమల్ల జంబయ్య మాదిగ,ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ గ్రామ సీనియర్ నాయకులు టి.మాశప్ప,కె మాషప్ప, ఈరన్న,వెంకటేష్, నర్సింలు,జంబయ్య, ఉలిగప్ప రంగప్ప నరసింహులు, జయన్న,సామాజిక ఉద్యమ నమస్సులతో, ఎం.ఎస్. ఎఫ్ పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షుడు మీసాల గణేష్ మాదిగ జిల్లాకో ఇన్చార్జి బుర్రి సతీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జి


## మైనింగ్ శాఖ రివ్యూ మీటింగ్‌లో మంత్రి డా. వివేక్ వెంకటస్వామి




అక్షర వేదం/చెన్నూరు జూన్ 21: ఈ రోజు హైదరాబాదులో డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో నిర్వహించిన మైనింగ్ శాఖ రివ్యూ మీటింగ్ లో తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మైనింగ్ శాఖ ఉన్నతి అధికారులతో కలిసి వివిధ అంశాలపై మంత్రి సమీక్ష జరిపారు. శాఖలో ఉన్న ప్రస్తుత పరిస్థితులు, మైనింగ్ అనుమతులు, శ్రమికుల సంక్షేమం, రెవెన్యూ పెంపు, భద్రతా చర్యలు తదితర విషయాలపై మంత్రివర్యులు ఆఫీసియల్స్ నుండి పూర్తి వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూలిమైన్‌ల నిర్వహణలో పారదర్శకత, కార్మికుల హక్కులు,పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వానికి పూర్తి కట్టుబాటు ఉంది. మైనింగ్ ద్వారా ఆదాయం పెరగడంతోపాటు, ప్రజలకు నష్టము కలగకుండా చూసే విధంగా శాఖ వ్యవహరించాలి అని స్పష్టం చేశారు.అధికారులను తగిన సూచనలు చేస్తూ, సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

## కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన హెచ్ఎంఎస్

అక్షర వేదం/శ్రీరాంపూర్ జూన్ 21: హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో బదిలీపై వచ్చిన అధికారులను మర్యాదపూర్వకముగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. కార్మిక సమస్యల పరిష్కారం కొరకు హెచ్ఎంఎస్ యూనియన్ సహకారము ఉంటుందని అధికారులకు తెలియ జేయడం జరిగింది. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. తప్పకుండా పరిష్కరిస్తామని యూనియన్ నాయకులకు తెలియజేయడం జరిగింది. హెచ్ఎంఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు సారయ్య, ఏరియా వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి పొన్నగంటి అశోక్, ఏరియా నాయకులు దుర్గం లక్ష్మణ్, పులి రాజేందర్, ఫిట్ కార్యదర్శిలు రేగుంట సందీప్, వినయ్, నామాల శ్రీనివాస్, అయితే వెంకటస్వామి, కొల్లూరి శ్రీనివాస్, పొట్టి సురేష్, గుగులోతు శశిధర్, గణేష్, తస్వీర్, జాడి దుర్గాప్రసాద్, అక్షయ్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.









## బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

**అక్షర వేదం/ధర్మారం:** పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం రాజారాం పల్లి లో ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు బి ఆర్ఎస్ ఎన్నో ఉత్తన పతనాలు చూసింది అయినా ఎన్నడూ అధైర్య పడలేదు అని ఆయన అన్నారు తెలంగాణ ప్రయోజనాలు హక్కులను కాపాడటంలో మనం ముందున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉన్నది మళ్లీ కెసిఆర్ రే రావాలనే అభిప్రాయం ప్రజల నుంచి వ్యక్తం అవుతుంది అని అన్నారు

## తాను పుట్టిన జాతి కోసం అహర్నిశలు కృషి చేస్తా

- జిల్లా అధ్యక్షురాలు బండ పెల్లి మల్లీశ్వరి



**హైదరాబాద్, జూన్ 21 (అక్షర వేదం) :** చాకలి ఎస్సీ సాధన సమితి జగిత్యాల జిల్లా అద్యక్షురాలిగా నియమితులుగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు కొత్త కొండ శ్రీలక్ష్మీకి శనివారం ఒక ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆమె మాట్లాడుడూ తనపై ఎంతో అభిమానంతో ప్రోత్సహించి ప్రత్యేక చొరవ తీసుకుని జగిత్యాల జిల్లా అధ్యక్షురాలుగా ఈ బాధ్యత ఇచ్చినందుకు తాను పుట్టిన జాతి కోసం ఎస్సీ రిజర్వేషన్ భావితరాల భవిష్యత్తు సాధించడమే లక్ష్యంగా ఏ త్యాగానికైనా సిద్ధమే అని పేర్కొన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని తన జాతికి మేలు చేస్తానని వాగ్దానం చేశారు.రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీలక్ష్మీకి ప్రత్యేక మైన ధన్యవాదాలు తెలియజేశారు.

## కార్మిక శాఖ మంత్రిని కలిసిన మాజీ ప్రభుత్వ విప్

**అక్షర వేదం/మందమర్రి జూన్ 21:** చెన్నూర్ మాజీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు సుదీర్ఘ కాలా అనంతరం అనారోగ్యంతో కోలుకున్న తర్వాత చెన్నూరు ఎమ్మెల్యే,కార్మికశాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి మంత్రి కావడంతో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది .



## యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం ఒత్తిడి నుండి ప్రశాంతత ఆనంద మయమైన జీవనం: జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస రావు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 21:** అంతర్ జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో,యోగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ.టి.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.ప్రతి ఒక్కరు యోగాను నిజ జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.యోగా ద్వారా పని ఒత్తిడి నుండి ఉపశమనం కలగడం తో పాటు,సంపూర్ణ,ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఆనందమాయమైన జీవితానికి ప్రతి ఒక్కరు యోగాను నిజ జీవితంలో అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు.11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో పతాంజలి యోగా వారి సహకారంతో కార్యక్రమాలు నిర్వహించడం.ఈ కార్యక్రమంలో,జిల్లా ఎస్పి పాల్గొని యోగా చెయ్యడం జరిగింది ఆరోగ్యంగా ఉంటూ ఆనందమైన జీవితానికి యోగా ఉపయోగ పడుతుందని,వేల సంవత్సరాల నుండి యోగా భారత దేశ సంస్కృతిలో బాగంగా ఉండడం మనకు దక్కిన గొప్ప గౌరవం అని,ప్రపంచ దేశాలు యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రత్యేక గుర్తింపును ఇచ్చాయని అన్నారు.చేసే పని పై శ్రద్ధ పెరుగుటకు,మనసు ప్రశాంతంగా ఉంచు కొనుటకు యోగా ఎంతగానో ఉపయోగ పడుతుందని ఎప్పుడూ పని ఒత్తిడిలో ఉండే వారికి యోగా అంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు యోగాను నిజ జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని అన్నారు.కుటుంబాలకు,చిన్న పిల్లలకు డబ్బును కాకుండా యోగాను అందిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు.ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ట్రైనర్స్ పోలీసు అధికారులు,సిబ్బందితో యోగా ఆసనాలు,ధ్యానం,శ్వాస పైన ధ్యాస సూర్య నమస్కారాలు,ప్రాణాయామము, తదితర ఆసనాలు చేయించడం జరిగిందనీ తెలియజేస్తూ జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం జూన్ 26,మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా వారం పాటు నిర్వహించనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని,ప్రతి ఒక్కరూ డ్రగ్,రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని,యువతని అటు వైపు వెళ్లకుండా చైతన్యం చెయ్యాలని సూచించారు.డిఎస్పీ,వై.మొగిలయ్య,సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ,ఏ.ఓ.సతీష్ కుమార్, ఎస్బి.ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,గద్వాల అలంపూర్,శాంతి నగర్,సి.ఐ.లు టంగుటూరు శ్రీను,రవి బాబు,టాటా బాబు,అర్ ఐ వెంకటేష్,జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల,విభాగాల ఎస్సై లు,280 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్21:** జిల్లాలోని పలు కార్యాలయాలు, పాఠశాలలో యోగాసనాలు పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాసజయశంకర్ భూపాలపల్లి జిల్లా పిరమిడ్ సొసైటీ అధ్యక్షులు గడ్డం రామకృష్ణ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు గ్రామాల పాఠశాలలో ఉచిత యోగ శిక్షణ ఇచ్చారు. మహాముత్తారంలోని దొబ్బలపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మరియు కస్తూరిబా గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు ధ్యానం మరియు యోగా శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా భూపాలపల్లి పట్టణంలోని బిట్స్ స్కూల్లో విద్యార్థులకు ధ్యానం యోగ పట్ల అవగాహన కల్పించారు. భూపాలపల్లి సింగరేణి ఏరియా వర్క్ షాప్ మరియు కేటీకే సిక్స్ ఇంక్లైన్ గనిలో కార్మిక సోదరులకు ధ్యానం యోగ నేర్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యోగ అనగా కలయిక అని మనసు, శరీరం, ఆత్మ మూడింటిని కలిపేదే యోగమని అన్నారు. మనిషి ప్రాపంచిక మాయలో పడి దేహానికి ఇచ్చిన ప్రాముఖ్యత ఆత్మకు ఇవ్వడం లేదన్నారు. భూమ్మీద పుట్టిన ప్రతి మనిషికి సాధన అవసరమని అందుకే ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి ఒక రోజు యోగా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ప్రతి మనిషి ఉదయం సాయంత్రం యోగా ధ్యానం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని తెలిపారు. యోగా మరియు ధ్యానం అనేది మనిషిని చంచల స్థితి నుంచి నిచ్చల స్థితిలోకి నిశ్చల స్థితి నుండి నిర్మల స్థితిలోకి నిర్మల స్థితి నుండి శూన్యస్థితిలోకి తీసుకువస్తుందన్నారు. ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడి దూరం అవ్వడం అనేది సహజమైన విషయమని తనను తాను తెలుసుకోవడం కోసం ప్రయత్నించడం గొప్ప విషయం అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని మండలాల్లో గ్రామాల్లో ఇప్పటికే ధ్యానం యోగ పట్ల అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంకా ధ్యానం యోగ ఎక్కడైతే లేదో అక్కడ పూర్తిస్థాయిలో మా పిరమిడ్ మాస్టర్ల సహకారంతో ప్రతి గ్రామంలో గడపగడపకు ధ్యానం అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్లు, ఉపాధ్యాయులు, పిరమిడ్ మాస్టర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ మంత్రి బోస్ రాజుకి జన్మదిన శుభాకాంక్షలు

- తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





**అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 21:** నేడు కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా కేంద్రంలో,ఏర్పాటు చేసిన కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ మంత్రి బోస్.రాజు,డెబ్బై తొమ్మిదవ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,ఆ రాష్ట్ర విధాన సభ స్పీకర్,యు.టి.ఖాదర్, న్యాయశాఖ మంత్రి హెచ్.కె.పాటిల్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క,మరియు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కలిసి,బోస్.రాజు జీవిత చరిత్ర చైతన్య సాగర్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ మంత్రి బోస్.రాజు కి,గద్వాల ఎమ్మెల్యే,శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి భగవద్గీత పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చి హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,గద్వాల నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు,జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ విజయ్,మాజీ జెడ్పిటిసి రాజశేఖర్,మాజీ వైస్ ఛైర్మన్ రామకృష్ణ నాయుడు,నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి చంద్రశేఖర్,నవీన్ రెడ్డి,యుగంధర్ గౌడ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రామ పంచాయతీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నేతల సమావేశం

- తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ యూనైటెడ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు తేలుకంటి మురళి

**బచ్చన్నపేట, జూన్ 21(అక్షరవేదం):-** గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ అన్ని ఉద్యోగ సంఘాల జేఏసీ ఏర్పాటు చేసిన విధంగా నేడు హైద్రాబాద్‌లో సమావేశం తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ యూనైటెడ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు తేలుకంటి.మురళి,కాళ్ల ప్రభాకర్, శ్రీనివాస్ ఏర్పాటు చేస్తున్నారు. మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సుమారు 50 వేల మంది ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న దిశగా సంఘాలన్నీ ఏకం కావాలని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముందుగా కారోబార్, బిల్ కలెక్టర్లను యాధావిధిగా కారోబార్ స్థానంలో ఉండేలానాయకులు తేలుకంటిమురళి కాళ్ల ప్రబాకర్, శ్రీనివాస్‌లు ఉన్నారు. శనివారం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సుమారు 50 వేల మంది ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న దిశగా సంఘాలన్నీ ఏకం కావాలని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వ్యక్తం చేశారు. కారోబార్, బిల కలెక్టర్లను ముందుగా యాధావిధిగా కారోబార్ స్థానంలో చర్యలు తీసుకోవాలని, జీవో 51 నుంచి వారిని మినహాయింపు చేయాలని, వారందరికీ ప్రత్యేక స్టేటస్ ఇచ్చి గ్రీన్ ఛానల్ ద్వార నెలనెల వేతనాలు చెల్లించాలన్నారు. ప్రతీ ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సంఘం నుంచి 10 మంది వరకు హాజరు కావాలని నిర్ణయించారు. హైద్రాబాద్‌లోని ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ పక్కన ఉన్న సమావేశ మందిరంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు.


## మా కుమారునికి న్యాయం చేయాలని ధర్నా చేసిన తల్లిదండ్రులు

**అక్షర వేదం/మంథని: జూన్ 21:** పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీలో నివాసముంటున్న హెూంగార్డు దేవేందర్ కుమారుడు రాజ్ కుమార్ ను మంథని పోలీసులు కొట్టిన దెబ్బలకు తీవ్రంగా గాయపడి,ఆ మనస్థాపంతో ఆత్మహత్య చేసుకొని అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తమ కొడుకుని రక్షించి మా కడుపుకోత తీర్చాలని రాజ్ కుమార్ ను అంబులెన్స్ లో ఉంచి బాధితుడి తల్లిదండ్రులు మంథని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం రోజున ధర్నాకు దిగారు.బాధితుడి తండ్రి దేవేందర్ మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థలో పనిచేసే నా కుమారునికి సరైన న్యాయం జరగలేదని,సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని పోలీస్ డిపార్ట్మెంట్ పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.గత ఖరీఫ్ పంట కొనుగోలు సమయంలో వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద గొడవలకు పాల్పడుతున్నారంటూకొంతమంది ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుతో అకారణంగా తన కుమారుడిపై పోలీసులు కేసు నమోదు చేసి తీవ్రంగా కొట్టి గాయపరచడంతో తమ కుమారుడు విగత జీవుడై శరీరంలో ఎటువంటి చలనం లేక మంచానికే పరిమితమై విగతజీవుడై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడని అతను ఆరోపించాడు.ఈ సంఘటనపై మంథని పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధ్యులపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కేసును సాగదీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.తమ కుమారుడు ఈ స్థితికి రావడానికి కారణం మంథని పోలీసులు లేనని నా కుమారుని చావుకు కారణం కూడా వారేనని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. మంథని పోలీసులు సామాన్య ప్రజానీకానికి పోలీస్ స్టేషన్లో సరైన న్యాయం చేయట్లేదని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేసిన పరిస్థితి.కొద్దిరోజుల క్రితం అత్తగారి వేధింపులు తట్టుకోలేక ఒక మహిళ స్టేషన్ లో పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడంలేదనే సంఘటన మరువకముందే మళ్లీ ఇప్పుడు ఈ సంఘటన జరిగింది.మంథని సీఐ రాజు గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలకు నన్ను నమ్మండి నచ్చజెప్పే ప్రయత్నం చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో బాధితులు ధర్నా విరమించారు..



## మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దని తహసిల్దార్‌కు వినతి

**అక్షర వేదం/మంథని:జూన్ 21:** మంథని రెవెన్యూ శివారులోని రెడ్డి చెరువులో మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దని మంథని తహసిల్దార్ కుమారస్వామికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో మట్టి మాఫియా రాజ్యమేలుతుందని ఇటుక బట్టి యజమానులు మట్టి మాఫియా కుమ్మక్కై సహజ వనరులైన నల్ల మట్టిని దోచుకెళుతున్నారని విమర్శించారు.చెరువులో మట్టి తీయాలంటే రెవెన్యూ, ఇరిగేషన్,మైనింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో ఇచ్చిన నివేదికల ఆధారంగా అధికారులు అనుమతులు ఇవ్వాలని ఆ తర్వాతనే మట్టిని తీయాలని ఉన్నతాధికారులు ఏకపక్షంగా అనుమతులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు.రెడ్డి చెరువులో మట్టి వ్యాపారులు విచ్చలవిడిగా తవ్వకాలు చేపడుతున్నారని చెరువు శిఖం భూమిని కూడా వదలటం లేదని అన్నారు. ఇప్పటికే రెడ్డి చెరువు మట్టి తవ్వకాలకు రెండుసార్లు అనుమతులు ఇచ్చారన్నారు. ప్రభుత్వానికి అతి తక్కువ సీనరేజ్ చార్జీలు చెల్లించి కోట్లాది రూపాయలను దండుకుంటున్నారన్నారు. మట్టి లారీలు రోడ్డు భద్రత నియమాలను పాటించకుండా ఓవర్ లోడ్ తో నడపడం వల్ల రహదారులు దెబ్బతింటున్నావని వారు తెలిపారు.అధికారులు ప్రభుత్వ చెరువులు సంరక్షణ, ప్రజా సంక్షేమం కోసం ఆలోచిస్తున్నారా లేదా,ఇటుక బట్టి యజమానులు,మట్టి మాఫియా సంక్షేమం కోసం ఆలోచిస్తున్నారా అని ప్రశ్నించారు.భావితరాల కోసం రెడ్డి చెరువు సంరక్షణను దృష్టిలో పెట్టుకొని అధికారులు మళ్లీ మూడవసారి మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వద్దని కోరారు..





# నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి వినతి పత్రం అందజేసిన నాయకులు

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్21:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇంటర్ బోర్డు నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి శనివారం గోదావరిఖనిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వినతి పత్రం అందజేయడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తు, అధిక ఫీజుల వసూళ్లు, అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇంటర్ ప్రవేశం కోసం కళాశాలలకు వెళ్తే అడ్మిషన్ ఫీజు 2వేలనుండి 5వేల రూపాయలు దండుకోవడం జరుగుతుందని, ఇంటర్ పూర్తి చేసుకొని సర్టిఫికెట్స్ కోసం కళాశాలకు వెళ్తే 3వేలు ఇవ్వాలని, లేకపోతే సర్టిఫికెట్స్ ఇవ్వమని విద్యార్థులను వారి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేస్తున్న, ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రామగుండం మండలం అధ్యక్షులు మాతంగి సాగర్, సంగే రాహుల్, గాజుల వినయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని మున్సిపల్ సిబ్బంది






**అక్షర వేదం/మంథని:జూన్21:** మున్సిపల్ సిబ్బంది సమయపాలన పాటించడం లేదు.అధికారులు ఎటుపోయారన్నది సమాధానం చెప్పలేని పరిస్థితి ఉందంటే చూడండి.విధి నిర్వహణ పట్ల వాళ్లకున్న జవాబుదారితనం.మేము వచ్చిందే టైం.డ్యూటీ అన్నట్లు సమయపాలన పాటించక పోవడం విశేషం.స్థానిక ప్రజల ఎన్నో సమస్యలతో రద్దీగా ఉండే మున్సిపాలిటీలో విధులు నిర్వహించే అధికారులు,ఉద్యోగులు ఎంతో బాధ్యతగా పని చేయాల్సి ఉంటుంది.ప్రభుత్వ కార్యాలయాలు ఉదయం 10 గం"ల నుంచి సాయంత్రం 5 గం"ల వరకు ఉద్యోగులు తమ విధులను నిర్వహిస్తుంటారు. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. మమ్మల్ని అడిగేదెవరు అనే నిర్లక్ష్య ధోరణిలో మంథని మునిసిపల్ సిబ్బంది ఉన్నారు.ఉదయం10:30 అవుతున్న మంథని మున్సిపాలిటీ కార్యాలయానికి ఉద్యోగులు రాక దరఖాస్తులు ఎ వరికి ఇవ్వాలో తెలియని అగమ్య గోచర పరిస్థితి.శనివారం రోజున మంథని మున్సిపల్ కార్యాలయంలో చోటుచేసుకుంది.అధికారులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.జిల్లా ఉన్నత స్థాయిఅధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు,సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతి కార్యక్రమం

**అక్షర వేదం/మంథని:జూన్ 21:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుదిశ్వాస వరకు పోరాటం చేసిన ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.శనివారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సారధ్యంలో మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. పోరాటయోధుడే నాయకుడైతే పరిపాలన ఎలా ఉంటదో పదేళ్లు చూపించారని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలోకీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, లక్ష్యాలతో పరిపాలన అందించారని అన్నారు. జయశంకర్ ఉద్యమాలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఉద్యమకారుడిపై ఉందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఉద్యమ స్పూర్తితో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని పలువురు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..



# యోగాసనాలు ఆరోగ్యకరమైన జీవన విధానాలకు ప్రతిరూపాలు

- యూనిటీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు






**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా , జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం రాయగిరి పరిధిలో యూనిటీ ఫార్మసీ కాలేజ్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యోగ ఆసనాలు వేశారు . ఈ సందర్భంగా యూనిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ యోగ అనేది ఒక మహోన్నత సాధనం అని ప్రతి రోజు ప్రతి ఒక్కరూ యోగ , ధ్యానం చేయాలని అలా చేస్తే జీవిత కాలం సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు . అందరికి యోగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌ను సన్మానించి పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన భూక్య సంతోష్ నాయక్



**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా , జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల మరియు షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో కలిసి అంబేద్కర్ ఫోటో శల్వాతో సన్మానించి జిల్లాలోనీ గ్రామాల్లో తండాల్లో ఉండే పాఠశాలలో నాణ్యమైన వసతులు నాణ్యమైన విద్య మరియు గిరిజనులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అదేవిధంగా ములకలపల్లి రెవిన్యూ పరిధిలో 92 సర్వే నంబర్ గల భూమి సమస్యను పరిష్కరించాలని, ఎస్సీ, ఎస్టీ కేసు పరిష్కరించాలని, పలు ఎస్సీ, ఎస్టీ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సమస్యలను కలెక్టర్ ఆధ్వర్యంలో పరిష్కరించబడతాయని హామీ ఇవ్వడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు , ఎస్టి కమిషన్ మెంబర్ రాంబాబు నాయక్, డిఆర్డివో నాగిరెడ్డి, అడిషనల్ కలెక్టర్ , ఆర్డీవో ,రాజనాయక్, బూసి మహేష్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్స్‌లో ఉపాధ్యాయుల నిర్లక్ష్య ధోరణి

- స్పందించని మండల విద్యాధికారులు
- (ఎమ్ఈఓ) వెంటనే స్పదించి విద్యార్థులకు న్యాయం చేయాలి...




**అక్షర వేదం/షాద్ నగర్, జూన్ 21:** ఎస్ఎఫ్ఐ రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వద్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎఫ్ఐ ఆఫీస్ పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది.ఒక పక్క ప్రైవేట్ స్కూల్స్ లో ఫీజ్ లా దోపిడీతో పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తుంటే మరో పక్క ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో మూత్రశాలలు కడిగిపిస్తున్నారు విద్యార్థులకు చదువు అధించాల్సిన ఉపాధ్యాయులే ఈ విధంగా వారి బాధ్యత మరిచి ప్రవర్తిస్తున్న పరిస్థితి...నేరేలపల్లి విల్లెజ్ లో విద్యార్థులతో ఉపాధ్యాయులు మూత్రశాలలు కడిగిపిస్తే పట్టిగడ్డ టీచర్ లు మాత్రం మేము మ్ తక్కువ అని 7 మంది ఉపాధ్యాయురాలు తమ విధులకు సెలవు పెట్టి మరి వారి యొక్క సొంత అవసరాలకి వెళ్లారు....అయినప్పటికీ, ప్రభుత్వ బడులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. వీటిలో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల లేమి, నాణ్యమైన విద్యా పద్ధతుల లోపం మరియు నిధుల కొరత ప్రధానమైనవి. చాలా ప్రభుత్వ బడుల్లో తగిన గదులు, శుభ్రమైన తాగునీరు, మరుగుదొడ్లు, లైబ్రరీలు మరియు ల్యాబ్‌లు లేకపోవడం ఒక సాధారణ సమస్య. ఇంకా, ఉపాధ్యాయుల శిక్షణ మరియు నియామక ప్రక్రియలో లోపాలు విద్య నాణ్యతను దెబ్బతీస్తున్నాయి... మరో పక్క విద్యా బుద్దులు చెప్పాల్సిన గురువువులు వారికీ సహకరించడం లేదు ఇలా అయితే పేద విద్యార్థులు ఎలా చదువుకుంటారు.. వారు ఉన్నత స్థానాలకు ఈ విధంగా వెళ్తారు అని మేము అధికారులను ప్రశ్నిస్తున్నాము యస్ ఎఫ్ ఐ టౌన్ కార్యదర్శి శివ శంకర్, తరుణ్, వినయ్, అశోక్ పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే లక్ష్యం

- ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బిర్లా ఐలన్న
- చొక్ల తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ



**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా , జూన్ 21:**యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం చొక్ల తండా పిర్యా తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుస్తాపూర్ తాజామాజీ ఎంపీటీసీ ధనావత్ మోహన్ బాబు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భూక్యా రాజారాం నాయక్, మాజీ వార్డు మెంబర్ భూక్య మధు నాయక్, భూక్యా మాగత్య నాయక్, పిక్ల నాయక్, పంచాయతీ కార్యదర్శి మరియు కారోబార్ గ్రామస్తులు పాల్గొన్నారు



# 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించిన సౌత్ సెంట్రల్ రైల్వే

**అక్షర వేదం/కాజీపేట:** సౌత్ సెంట్రల్ రైల్వే ఇన్స్టిట్యూట్ కాజీపేట కమిటీ ఆధ్వర్యంలో రైల్వే కమ్యూనిటీ హాల్లో ఉదయం 6:30 నిమిషాల నుండి 7:30 నిమిషాల వరకు దాదాపు 60 మంది రైల్వే కార్మికులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యోగా మాస్టర్ సీనియర్ లోకో పైలెట్ అరుణ్ మాట్లాడుతూ యోగా వలన మానవాళికి జరిగే మేలును ఆయన తెలియజేస్తూ నిత్యం సూర్యోదయానికి ముందు నీ నిద్రలేచి కాలకృత్యాల అనంతరం యోగ నిర్వహించాలని దీనివల్ల చురుకుగా ఉంటామని అనారోగ్యం దరిదాపులకు కూడా రాదని అన్నారు. కమిటీ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్, జాయింట్ సెక్రటరీ ఎం.రాజయ్య, ట్రెజరర్ జి.రాజేశ్వరరావు, దరావత్ రఘు, కమిటీ సభ్యులు పి. ప్రశాంత్, రవి కిరణ్ పాల్గొన్నారు.

# 26న జరిగే సిపిఐ 18వ మండల మహాసభలను జయప్రదం చేయండి

**– సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ**



**అక్షర వేదం/రామన్నపేట జూన్ 21:**26న మల్లికార్జున ఫంక్షన్ హాల్‌లో జరిగే సిపిఐ 18వ మండల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేసారని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ తెలిపారు. ..ఈ మహాసభలు సిపిఐ పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజాసమస్యలపై నిర్మాణాత్మక పోరాటాలు చేయడానికి దోహద పడతాయని అన్నారు. కరపత్రం విడుదల చేసిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, రెబ్బసు రాములు, ఊట్కూరి. భగవంత, శివరాత్రి సమ్మయ్య, గంగాపురం వెంకటయ్య, వీరమళ్ళ ముత్తయ్య, శ్రీరామోజు నర్సింహ్మ చారి ఊట్కూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

# ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి



**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా , జూన్ 21:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం రోజున తెలంగాణ రాష్ట్రం కోసం అనునిత్యం పరితపించీ తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి, మలి దశ ఉద్యామానికీ సిద్ధాంతకర్తగా నిలిచిన ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించినారు.

# ఆర్థిక సహాయం అందజేసిన యషీల్ గౌడ్

**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా , జూన్ 21:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని బస్వా పురం గ్రామానికి చెందిన ఉడుత వెంకటేష్–లావణ్యఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స (ఆపరేషన్) చేయించుకున్నారు. శనివారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 20వేలు ఆర్థిక సహాయం అందజేసిన చేసిన టిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశీల్ గౌడ్. వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఆ కుటుం బానికి అండగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు ముల్లె నాగేంద్రబాబు,బి ఆర్ ఎస్ గ్రామశాఖ కార్యదర్శి మర్రి వెంకటేశం,యూత్ అధ్యక్షులు వినయ్ కుమార్,మచ్చ కాశీనాథ్, బరిగే నరేష్,అరముల్లా నర్సింహ, గణేష్,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

